# న్యూయార్క్ లో నాట్స్ ఉచిత వైద్య శిబిరం

Rate this item (0 votes)

Email | Print



**రోగులకు ఉచితంగా షుగర్ చెక్ మిషన్లు, ఫ్లూ షాట్స్**

సేవే గమ్యం అనే నినదించే **ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్** న్యూయార్క్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. శిరిడిసాయి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ఈ ఉచిత వైద్యశిబిరానికి స్థానికంగా ఉండే భారతీయ వైద్యుల తమ సేవలను అందించేందుకు ముందుకొచ్చారు. 73 మంది రోగులకు ఉచితంగా ఈ శిబిరంలో వైద్య సేవలు అందించారు. వీరిలో 42 మంది ఉచితంగా ఫ్లూషాట్స్ ఇచ్చారు. ఈ ఫ్లూ షాట్స్ ఎవరికి అవసరమనేది గుర్తించి డాక్టర్లు మాధురి అడబాల, దుర్గ మద్దినేని, ప్రవీణ్ పరుచూరి అందించారు.

డాక్టర్ క్రైగ్ పెర్లమ్యాన్, ప్రవీణ్ పరుచూరు, తరుణ్ వసిల్, భారతి రెడ్డి, శుభా అట్లూరి, జ్యోతి జాస్తి, జానకి కానుమిల్లి, పూర్ణ అట్లూరి, నీల్ మండవ, దుర్గా మద్దినేతి, రాధా ఓలేటి, మధు కొర్రపాటికి ఉచిత వైద్య శిబిరం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ శిబిరానికి వచ్చిన రోగులకు డాక్టర్ క్రైగ్ పెర్లమ్యాన్, డాక్టర్ నీల్, మండవ, రాజశేఖర్ అల్లాడతో కలిసి రోగులకు అక్యుచెక్ తో పరీక్షలు నిర్వహించారు. షుగర్, బీపీ చెక్ చేయడంతో పాటు వారికి కావాల్సిన వైద్య సలహాలు అందించారు. 50 అక్యుచెక్ మిషన్లను ఉచితంగా రోగులకు పంపిణి చేశారు. తరుణ్ వాసిల్ ఉచితంగా ఫ్లూ షాట్స్ ను రోగులకు అందించారు.

అనుపమ మండవ 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారి సమస్యలు గుర్తించారు. వారికి విలువైన వైద్య సలహాలు అందించారు. పది మంది రోగులకు మధుమేహం నియంత్రణలో లేదని డాక్టర్లు గుర్తించారు. మరికొందరి గుండె జబ్బు వచ్చే అవకాశాలను గుర్తించి డాక్టర్లు వారిని అప్రమత్తం చేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. నాట్స్ టీం సభ్యులు మూర్తి గులివెందల, పూర్ణ అట్లూరి, క్రిష్ణ వేణి, రాజ్ అల్లాడ ఈ నాట్స్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.. పర్యవేక్షణలో కీలకంగా వ్యవహారించారు. విద్యార్థులు క్రిష్ణ సన్యాల్, మోక్ష పరుచూరి, సందీప్ ఓలేటి రోగుల వివరాలు నమోదు చేసి తమవంతు సేవలు అందించారు. టీఎస్ సీఏ ప్రతినిధులైన రావు ఓలేటి, అశోక్ చింతకుంట, ముత్యాల వెంకటేష్, శ్రీలు ఈ ఉచిత వైద్య శిబిరానికి తమవంతు సహకారం అందించారు. సాయి ఆలయంలో శిబిరం ఏర్పాటుకోసం శివ హరణ్, గౌరీలు కూడా ఈ శిబిరం కోసం తమ వంతు సాయం చేశారు.

శ్రీ శిరిడిసాయి ఈ శిబిరానికి స్థలం ఇవ్వడంతో పాటు భోజన వసతి కూడా కల్పించింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నాట్స్ తరపున ధన్యవాదాలు తెలిపింది. "మిమ్మల్ని మీరు కనుగొనడానికి ఉత్తమ మార్గం ఏమిటంటే ఇతరుల సేవలో మిమ్మల్ని మీరు మరిచి పోవడమే " అనే గాంధీ సూక్తితో నాట్స్ అడుగులు వేస్తుంది. అదే స్పూర్తితో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తోంది.

**View Event Gallery**

Tweet 0 | Like 0 | g+1

« చికాగోలో తెలుగువారి క్రికెట్ టోర్నమెంట్ సీటీఏ, నాట్స్ ఆధ్వర్యంలో నిర్వహణ

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం »

Login to post comments

## Political News



14వ ఆర్థిక సంఘం సమావేశం



సానియాకు మరో కోటి



కేసీఆర్ నాకు తండ్రి లాంటి వారు : డిప్యూటీ సీఎం రాజయ్య



పోలవరం ప్రాజెక్టుపై ఏపీ సర్కార్ మరో ముందడుగు



ఉద్యమాల పేరిట మభ్యపెట్టడం తప్ప ఒరగబెట్టిందేమిలేదు : రాపోలు

Telugu Times ANDROID APP ON Google play Click here to Download

Telugu Times Available on the App Store Click here to Download

## Find us on Facebook

Telugu Times
Like

52,567 people like Telugu Times.

Facebook social plugin

Copyright © 2014 Telugu Times. All Rights Reserved.

Scroll to Top